# ఏడుపాయల్లో ఘనంగా మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు

## శ్రీ ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో శనివారం నాడు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు



పాపన్నపేట, మండలం,
రిపోర్టర్ ఏం రవీందర్(శుభోదయం న్యూస్):

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీఏడుపాయల వనదుర్గా మాత సన్నిధిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేరుమీద వనదుర్గా మాతకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేసి హన్మంతరావు నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో జీవించాలని,సుఖ సంతోషాలను ప్రసాదించాలని,మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని అమ్మవారిని మొక్కుకొని ప్రార్థించారు. అనంతరం ఆలయ రాజగోపురం ప్రాంగణంలో భారీ కేక్ కట్ చేసి హన్మంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.ప్రశాంత్ రెడ్డి,పి.ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్,మాజీ జడ్పీటీసీ లింగన్నగారి మల్లప్ప, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్,ఎన్ జీవన్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప,ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శీ నర్సింలు, యువజన కాంగ్రెస్ నాయకులు కే.భరత్ గౌడ్, మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ మక్కాన్ సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక





పెద్దపల్లి జిల్లా, స్టాఫ్ రిపోర్టర్-
(శుభోదయం న్యూస్):

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆయన కు పార్టీ కండువా కప్పి సాధరం గా ఆహ్వానించారు.పార్టీలో చేరిన అనంతరం కన్నూరి సతీష్ కుమార్ పలువురు కీలక కాంగ్రెస్ నేతలను మర్యాద పూర్వకంగా కలిశారు.నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ ను కలిసి రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అలాగే మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిని కలిసి పార్టీ అభివృద్ధి కి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం పట్టణంలో బి థర్మల్ 1x800 మెగావాట్ల ఏర్పాటు అనేది ఇక్కడి ప్రజల ఆకాంక్ష,నెర వేరుస్తున్నరు, అందుకు వారికి ధన్య వాదములు, రామగుండం పట్టణం కు 20కోట్ల నిధులు కేటాయించినందు కు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ లో చేరుతున్నాను.అని మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వం లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసు కెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గా నగర్ లో ఘనంగా రామగుండం ఎమ్మెల్యే సతీమణి

**మనాలి రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు**

రామగుండం మండలం, రిపోర్టర్
(శుభోదయం న్యూస్):





దుర్గా నగర్ లే అవుట్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీల సంబరాలు అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు నిర్వహించినారు. స్థానిక దుర్గ నగర్ లే అవుట్ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటే విధంగా మహిళా సోదరీమణులకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది ఈ రంగవల్లుల పోటీలకు ముఖ్యఅతిథిగా రాజ్ ఠాకూర్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ వారు మాట్లాడుతూ.... పండుగలు అనేవి మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేస్తాయని, అందరూ ఒకచోట చేరి పండుగ జరుపుకోవడంతో బంధాలు, బంధుత్వాలు బలపడు తాయన్నారు. మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు ఎంతగానో దోమతో పడ తాయని ఆమె పేర్కొన్నారు, సంక్రాంతి వంటి పండుగలు మన సంప్ర దాయాలు సంస్కృతి విలువల ను తరతరాలకు అందించడం లో కీలక పాత్ర పోషిస్తాయని మహిళల్లోనూ ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం పాటు సామాజిక ఐక్యతకు బల పరుస్తాయని ఆమె అన్నారు,ముఖ్యంగా సంక్రాంతి పండుగ రైతుల పండుగ అని, రైతులు పండించిన పంట చేతికి వచ్చేవేళ వారు ఆనందంతో భూతల్లికి, ప్రకృతి కి,సూర్య భగవానునికి కృతజ్ఞతలు తెలియజేస్తారని తెలిపారు. ఇలాంటి గొప్ప పండుగ సందర్భంగా మహిళా మణులకు ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి బహు మతులు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి దుర్గా నగర్ లేఔట్ కాలనీ అధ్యక్షులు పందిల్ల బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యంగా ఈరోజు మనాలి సింగ్ రాజ్ ఠాకుర్, ముందస్తు జన్మదిన వేడుకలను కాలని బంధువు లందరూ జరుపు కోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎక్కువ సంఖ్య లో మహిళా సోదరీమణులు రంగవల్లుల పోటీలలో పాల్గొనడం అభినందనీయం అన్నారు.దుర్గ నగర్ లేఔట్ కాలనీ జనరల్ సెక్రెటరీ కంది రవీందర్ రెడ్డి, కోశాధికారి కొల్లూరి సుధాకర్,బాలసాని పద్మ - స్వామి గౌడ్, ముగ్గుల పోటీల కార్యక్రమ భాధ్యతలు తీసుకొని చక్కగా నిర్వహించారని కొనియాడారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి బాష బోయిన స్రవంతి అనిల్, ద్వితీయ బహుమతి కనపర్తి లావణ్య ప్రశాంత్, తృతీయ బహుమతి డాక్టర్ కొమ్మ కిరణ్మయి ధన రాజ్ మరియు వీటితో పాటు 27 మంది కన్సోలేషన్ బహు మతులు పొందారు. వీటిలో పాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న మనలి సింగ్ రాజ్ ఠాకూర్, ప్రతి ఒక్కరికి బహు మతులు రాజ్ ఠాకూర్ సేవా సమితి నుంచి అందించారు, అదే విధంగా చందా తిరుపతి, మరియు మల్లేశ్వర్ రావు, కు ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ ఎగ్జి క్యూటివ్ అధ్యక్షులు ఉమ్మేంతల దేవేందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆర్గనైజర్ బాల సాని స్వామి గౌడ్ , గౌరవ అడ్వైజర్ హరిప్రసాద్ సార్, డాక్టర్ నాగిరెడ్డి ,డాక్టర్ దుర్గా ప్రసాద్, మల్లీశ్వర రావు మరియు ఉపాధ్యక్షులు కరివేద సత్య నారాయణ రెడ్డి, భాష బోయిన అనిల్,మోసం శ్రీనివాస్,దుర్గ నగర్ కాలనీ మాజీ సెక్రటరీ జక్కుల నారాయణ,జాయింట్ సెక్రెటరీ మల్లేశము, జాయింట్ సెక్రెటరీ గసిగంటి శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుర్రం శ్రీనివాస్,గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కొల్లూరి విజేందర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కనపర్తి ప్రశాంత్ కుమార్ మరియు కార్యవర్గ సభ్యులు పిన్నింటి రవీందర్ రెడ్డి, నరేందర్,గీట్ల నారోత్తం రెడ్డి, లింగయ్య చంద్రయ్య , జనార్ధన్,అంబాల రాజయ్య, మధునయ్య తో పాటు పెద్ద సంఖ్యలో కాలని మహిళలు కాలనీ వాసులు పాల్గొని ముగ్గుల పోటీలు విజయ వంతం చేశారు.

## గోదావరిఖని ఇందిరానగర్ అంగన్వాడి కేంద్రంలో కమ్యూనిటీ బెస్ట్ ఈవెంట్

**అంగన్వాడి కేంద్రంలో సంక్రాంతి సంబరాలు**

రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయంన్యూస్):



గోదావరిఖని ఇందిరానగర్ లోని అంగన్వాడీ కేంద్రం 1 శనివారం ఉదయం కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్ లో భాగంగా ఇందిరానగర్ కు చెందిన తరుమాజీ అనే గర్భిణీకి శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిల్లలకు పండుగల గురించి అవగాహన కల్పించేందుకు సంక్రాంతి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత, ఆయా అరుణ, కాలనీవాసులు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## కొడకంచి శ్రీ ఆదినారాయణ స్వామి వార్షికోత్సవ (జాతర) గోడపత్రిక ఆవిష్కరణ

జిన్నారం (శుభోదయం న్యూస్):



సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ కొడకంచి గ్రామ పరిధిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి వారి దివ్య వార్షికోత్సవం (జాతర) గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. వెయ్యేల చరిత్ర గల ఈ యొక్క ఆలయం ప్రత్యేకత బంగారు బల్లి, వెండి బల్లి కంచికి కి వెళ్లకున్న కొడకంచి కి వెళ్లాలని ఇక్కడ ప్రతిదీ. మాఘ శుద్ధ చవితి గురువారం ఈనెల 22న మొదలుకొని మాఘ శుద్ధ త్రయోదశి శనివారం 31వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్ అల్లాణి రామోజీరావు తెలిపారు. స్వామివారి దివ్య రథోత్సవం ఊరేగింపు (జాతర)29 న ఉంటుందని ఆలయ అర్చకులు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమం గ్రామ పెద్దల సమక్షంలో గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ లో ప్రి ప్రైమరీ విద్యార్థులకు ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):




గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తుగా ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీప్రైమరీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి గంగిరెద్దు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ధనుర్మాసాన్ని పురస్కరించుకుని చిన్నారులు గోదాదేవి, ఆండాళ్ అమ్మ, వెంకటేశ్వర స్వామి వేషధారణలో పాల్గొని ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి వేషధారణ, గోదాదేవిఆండాళ్ అమ్మల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా చిన్నారులు సంక్రాంతి పాటలకు చక్కని నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. అలాగే పిల్లలకు భోగిపళ్ళు పోసి, సూర్య భగవానుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అలెంకి శ్రీనివాస్ , కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుమ్మడిదలలో క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓపెన్ టు ఆల్ కబడ్డీ & వాలీబాల్ క్రీడా పోటీలను శనివారం ఉదయం లాంచనంగా ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. నేటి తరం విద్యార్థి, యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా క్రీడా కార్యక్రమాలు రూపొందించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యత, ఆత్మవిశ్వాసం లభిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. హాజరైన గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సీఐ రమణారెడ్డి, షేక్ హుస్సేన్, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు : (శుభోదయం న్యూస్)



ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన చెన్ బసప్ప గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శనివారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో బసప్ప కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, నర్సింలు, రాజన్ సింగ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

